విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
-జేసీ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలోని వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయడం జరుగు తుందని కాకినాడ జిల్లా నూతన సంయుక్త కలెక్టర్(జేసీ) ఎస్.రామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహి స్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం

కాకినాడ జిల్లా జేసీగా నియమించిన నేపథ్యంలో ఆయన బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాధాన్యత అంశాలపై ఇరువురు చర్చించారు. నూతన జేసీగా బాధ్యతలు స్వీకరించిన రామ్ సుందర్ రెడ్డిని జిల్లా రెవెన్యూ అధికారి డి. తిప్పే నాయక్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జే. వెంకటరావు, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, పౌరసరఫరాల సంస్థ, సర్వే, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను జిల్లా రెవెన్యూ అధికారితో కలిసి పరిశీలించారు.

మహిళా శక్తికి ప్రతీక మొల్ల

విశాలాంధ్ర - ఆలమూరు : మహిళా శక్తికి, జ్ఞాన సంపదకు మహా కవయిత్రి మొల్లమాంబ ప్రతీకగా నిలిచారని ఆలమూరు మండల శాలివాహన కుమ్మరి సంఘ అధ్యక్షులు మల్ల వరపు మల్లేశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆలమూరులో శాలివాహన సంఘ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులు అర్పించారు. అలతి, అలతి పదాలతో రామాయణాన్ని తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముద్దులయ్యేలా మొల్లమాంబ చేసిందని, ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందని, రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా ఆమె ఖ్యాతి గడించిందని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. అటువంటి మహా కవయిత్రి గురించి నేటి తరం వారంతా తెలుసుకోవాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

సోషల్ ఆడిట్ పై శిక్షణ

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు 2023- 24 విద్యా సంవత్సరమునకు సంబంధించి పాఠశాలలకు సోషల్ ఆడిట్ గురించి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాశాఖ అధికారి

కె. లీలావతి మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మొబైల్ యాప్‌లో సోషల్ ఆడిట్ సర్వే పూర్తి చేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంకు అతిథిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోషల్ ఆడిట్ సర్వే ఫామ్ పూర్తి చేయవలసి ఉంటుందని పాఠశాల వివరములు తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రావులపాలెం నుండి విచ్చేసిన ఉపాధ్యాయురాలు సిహెచ్ సూర్యలక్ష్మి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈమె సోషల్ ఆడిట్ సర్వే ఏవిధంగా చేయాలో ఉపాధ్యాయులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల ఐటీ సిబ్బంది వెంకటేశ్వరరావు, ధనరాజు, ప్రకాష్, స్వామి, సిఆర్పిలు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు జగన్ కుట్రే

విశాలాంధ్ర - రాజోలు : టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసుల నమోదు సీఎం జగన్ కుట్రలో భాగమేనని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ మండిపడ్డారు. రాజోలులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధానిలో అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు

తదితరులపై ఛార్జిషీట్ నమోదు చేయడాన్ని తప్పుబట్టారు. దొంగే ఇతరులను దొంగా..దొంగా..అని అరుస్తున్నట్లుంది జగన్ రెడ్డి వ్యవహారం అని ఆయన మండిపడ్డారు. ఇడుపులపాయలో 700 ఎకరాలు అసైన్డ్ భూములను జగన్ స్వాధీనం చేసుకున్నది నిజం కాదా? అని ఆయన నిలదీశారు. చంద్రబాబు దేవుడితో సమానమని రాజధాని రైతులంటుంటే జగనేమో దెయ్యంతో పోలుస్తాడా? అని వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధం సభలు విఫలం కావడంతో జగన్‌కు దిక్కుతోచడం లేదని, అందుకే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నాడని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిపై బురదజల్లడం, అక్కసు వెళ్లగక్కడం నిరంతర ప్రక్రియగా పెట్టుకున్నట్లు ఉందని విమర్శించారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందితే ప్రజలకు సౌకర్యాలు కల్పించవచ్చని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజవర్గ వైకాపా ఇన్‌చార్జి వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. బుధవారం శ్రీరాంపురం పంచాయతీ పరిధిలో ఉన్న ముమ్మిడివారిపాడు గ్రామంలో సిసి రోడ్డుకు ఎంపీ గీత

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ముమ్మిడి వారి పోడు నుండి బీచ్ రోడ్డుకు వెళ్లే రహదారికి కోటి పది లక్షల రూపాయలు అవసరం అవ్వగా సిఎస్ఆర్ ఫౌండేషన్ నుండి అరబిందో వారు సహకారంతో బీచ్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. సహకరించిన అరబిందో యాజమాన్యానికి ఎంపీ గీత కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలు బాగుంటే పట్టణాలు బాగుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి రమేష్, రాష్ట్ర వైసీపీ నాయకులు రావు చిన్నారావు, వెంగలి సుబ్బారావు, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్, సర్పంచులు నక్క మణికంఠ, ఉమ్మిడి మేరీ జాన్, బండి రాణి దావీదు, మండల అధ్యక్షులు, ఆనాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఎంపీ శంకుస్థాపన

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణంలో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ భవనం నిర్మాణానికి కాకినాడ ఎంపీ, పిఠాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జి వంగా గీతా విశ్వనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ పిఠాపురంలో రూ.కోటి10లక్షల వ్యయంతో ఎస్‌సి కమ్యూనిటీ భవనాన్ని, రూ.కోటి వ్యయంతో

ఓసి కమ్యూనిటీ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన వీటన్నింటిని నిర్మించి తీరుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే వర్మ అడ్డుతగులుతున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొత్తపల్లి పద్మ బుజ్జి, పచ్చిమళ్ళ జ్యోతి అప్పలరాజులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి బాబి, వార్డు కౌన్సిలర్లు, బిసి నాయకులు, వైస్సార్సీపీ నాయకులు వజ్రపు వీరేష్, మాదిరెడ్డి దొరబాబు, వాసంశెట్టి సూర్య ప్రకాష్, కర్రి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : త్వరలో సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు, అఫిడవిట్లు సమర్పించే విషయంలో ఎన్నికల కమిషన్ నియమావళి, సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో జీ.నరసింహులు, రాజమండ్రీ పార్లమెంటు ఏఆర్వోఆర్. కృష్ణ నాయక్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్

మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో కూడి నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, ప్రజల ద్వారా వచ్చే ఫిర్యాదులు, వివిధ మాధ్యమాల్లో వచ్చే ప్రతికూల వార్తల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త ఓటర్లుగా నమోదైన వారికి ఎపిక్ కార్డుల పంపిణీ చెయ్యడం జరుగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కు ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో పరిశీలించుకునే వెసులుబాటు ఉందన్నారు. జిల్లాకి కొత్తగా లక్షా 70 వేల ఎపిక్ కార్డులు వచ్చాయని, వాటిని ఓటర్ల కు అందచెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలోనే జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి డి ఆర్. కృష్ణ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా, తదితరులు పాల్గొన్నారు.

మొల్లమాంబకు ఎస్పీ శ్రీధర్ నివాళులు

విశాలాంధ్ర - అమలాపురం : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్. తొలి తెలుగు కవయిత్రి, రామాయణ మహా గ్రంథ తెలుగు అనువాది, స్త్రీల పట్ల సమాజంలో ఉన్న వివక్షను చేదించుకొని వెలుగు

చూసిన నారీమణి కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ఎస్పీ ఎస్ శ్రీధర్, పోలీస్ అధికారులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో స్త్రీలు, అణగారిన కులాల పట్ల సమాజంలో ఉన్న వివక్షను ఛేదించుకొని వెలుగు చూసిన నారీమణి, తెలుగు మొదటి కవయిత్రి మొల్ల అన్నారు. తన కవితా కళతో అందరికి ఆదర్శంగా నిలిచిందని, ఆమె జీవించిన కాలంలో వర్ణ దురహంకారాన్ని ఎదుర్కొని తనని తాను నిరూపించుకున్న సాహసి అన్నారు. తెలుగు సాహితీ సరస్వతికి మొల్ల అందించిన "మొల్ల రామాయణము" కంఠ ఆభరణం వంటిదని, కవితను పరిమితితో అల్లగల ప్రతిభాశాలైన ఆమె తన సరళ రమణీయమైన రచనా శైలి వలన సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువాదించిన ఆమె "మొల్ల రామాయణం" విద్యాలయాలలో పాఠ్యాంశం అయ్యిందని పేర్కొన్నారు. కవయిత్రి మొల్లను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్ ఖాదర్ బాషా, ఎస్బి సీఐలు బి రాజ శేఖర్, వి శ్రీనివాస్, ఏఆర్ ఇన్స్పెక్టర్, డిపిఓ ఏఓ జగన్నాధ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకమైన కమిటీలు గ్రామస్థాయిలో పర్యటించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : జిల్లావ్యాప్తంగా మండల, గ్రామ బూతు లెవల్ కమిటీల నియామకం

పూర్తయిన సందర్భంగా ఆయా కమిటీలు గ్రామాల్లో పర్యటించాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అన్నారు. కొవ్వూరులో కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కమిటీలలో ఉన్న పేర్లను ప్రకటిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు. కొవ్వూరు టౌన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గంధం బాపూజీ, కొవ్వూరు రూరల్ అధ్యక్షులుగా జొన్నకూటి రవికుమార్, చాగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, బొనిగే రాంబాబు, తాళ్లపూడి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాయన సుబ్బారావు, నిడదవోలు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కారింకి వెంకటేశ్వరరావు, పెరవలి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బుద్ధన లక్ష్మణరావు, ఉండ్రాజవరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరుటూరి రామకృష్ణ వరప్రసాద్ చౌదరి, నిడదవోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా స్థానాపతి ఉషారాణి, గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వెలగా రామకృష్ణ, గోపాలపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహన్ రావు, నల్లజర్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఫ్రాన్సిస్, రాజానగరం మండల అధ్యక్షులు ముప్పిడి శ్రీను, సీతానగరం మండల అధ్యక్షులు నల్ల వీర్రాజు, అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండల ప్రెసిడెంట్ మట్టడి రాజేష్, పెదపూడి మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోచ్చా ఏసు, కోరుకొండ మండల అధ్యక్షులుగా సత్య ప్రసాద్ పేర్లను వెల్లడించారు.

పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం పంచాయతీ పరిధిలో రెండు సచివాల యంలో బుధవారం జగనన్న ఇళ్ల స్థలాలు

మంజూరు చేసిన విషయం తెలిసిందే. వాటి పట్టాలు రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్ట లబ్దిదారులకు సర్పంచ్ కడిమి చిన్నవరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి సీనియర్ నాయకులు మోటూరి సత్తెం కాపు, చిక్కం బాలయ్య, తోలేటి రామ్ కుమార్, వాలంటీర్లు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర రక్షణ బలగాల కవాతు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలతో పట్టణాలు, పల్లెల్లో మేమున్నాం అంటూ ప్రజలకు భరోసా ఇస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా కేంద్ర బలగాలతో గురువారం ఫ్లాగ్ మార్చ్ ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి, లొల్ల మరియు మెర్లపాలెం గ్రామాలలో నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గంలో వివిధ

గ్రామాలలో స్థానిక పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఎన్నికల భద్రతా విధుల నిర్వహణకు వచ్చిన కేంద్ర రక్షణ బలగాలైన సీఐఎస్ఎఫ్ బృందాలతో కలిసి సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ ఎం. రామ్ కుమార్, ఆత్రేయపురం ఎస్సై ఎస్. శ్రీనివాస్, కేంద్ర బలగాలు, అధికారులు, పోలీస్ సిబ్బంది ఈ కవాతులో పాల్గొని రానున్న ఎన్నికల విధుల కోసం తాము సిద్ధంగా ఉన్నామంటూ కవాతు ద్వారా చాటి చెప్పారు.

ప్రకటన

మా క్లయింటు అయిన **M/s. Amruth Industries**, rep. by its Managing Partner **కొవ్వూరి చంద్రలేఖ** గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ఫర్మ్‌లోని పార్టనర్ అయిన **శ్రీమతి సత్తి నాగజ్యోతి** గారు (వెదురుపాక) మా యొక్క Amruth Industries ఫర్మ్ నుండి ది.17-08-2023 తేదీన రిటైర్ అయి యున్నారు. కావున మా ఫర్మ్ యొక్క బిజినెస్‌లో గాని ఇతర లావాదేవీలతో గాని, ఫర్మ్ యొక్క ఏ ఆర్థిక వ్యవహారాలలో గాని, బ్యాంకుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలలో గాని సదరు సత్తి నాగజ్యోతి గారికి పై తేదీ నుండి ఏ విధమైన సంబంధం లేదని ఇందుమూలంగా తెలియజేయుచున్నాము.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

పాస్‌పోర్ట్ పోయినది

తూ.గో జిల్లా: గోపాలపురం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన **కొరపాటి చిన్నారి** అను నాయొక్క **P1729154** నంబరు గల పాస్‌పోర్టు, ఏటీఎం కార్డు **రాజమండ్రి కోటిపల్లి** బస్‌స్టాండులో పోయినవి. దొరికిన వారు దయ చేసి **8977960510** అనే నా యొక్క ఫోన్ నంబర్‌కు ఫోన్ చెయ్యగలరు.

సర్కార్ ఎక్స్‌ప్రెస్ పొడిగింపు పట్ల హర్షం
జెండా ఊపి ప్రారంభించిన మల్లాడి

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర పాలిత ప్రాంతం యానం వాసులకు నిత్యం వారి రాజధాని పాండిచ్చేరితో అనేక పనులు ముడిపడి ఉన్నందున యానం ప్రాంత ప్రజలు పుదుచ్చేరి వెళ్లాలంటే కాకినాడ నుండి చెన్నై వరకు వెళ్లి అక్కడ మళ్ల లోకల్ ట్రైన్ గాని బస్సు గాని వెళ్లాల్సిన పరిస్థితి ఈ సమస్యను పార్ల

మెంట్ సభ్యులు వైద్యులు పార్లమెంట్లో ప్రస్తావించిన నేపథ్యంలో కాకినాడ నుండి సర్కార్ ఎక్స్ప్రెస్ ట్రైన్ నేరుగా పుదుచ్చేరి వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడంతో ఈరోజు పుదుచ్చేరి వరకు పొడిగింపు కాకినాడ నుండి చెన్నై వెళ్ళే సర్కార్ ఎక్స్ప్రెస్ ట్రైన్‌కు కాకినాడ స్టేషన్లో యానాం కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి మల్లాడి సత్తిబాబు, పిల్లి చిన్న, కాకినాడ కాంగ్రెస్ సిటీ అధ్యక్షులు దాట్ల గాంధీ రాజు అలాగే యానం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకే బంగారం, దున్న చక్రవర్తి. జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లిడి కృష్ణ కరప మండలం, కాకినాడ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తండ్రంకి రమణ మూర్తి, కాంగ్రెస్ పీసీసీ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పచ్చ జెండా ఊపి ప్రారంభించి ప్రయాణికులకు స్వీట్లు అందజేశారు.

నేషనల్ ల్యాబ్ టెక్నీషియన్ డే

విశాలాంధ్ర - కాకినాడ : నేషనల్ ల్యాబ్ టెక్నీషియన్ డేను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పాండురంగ విట్టల్ మాట్లాడుతూ జిజిహెచ్‌లో

ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది అందరూ బాగా పనిచేసి హాస్పిటల్‌కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వారి సేవలను అభినందించారు. వారి సేవలకు గుర్తుగా మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ పుష్కర రావు, డిసిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ రాహుల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యమునా నర్సింగ్ సూపరింటెండెంట్ సంధ్యా రాణి, జిజిహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ, మేనేజర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఇళ్ల పత్రాలు అందజేత

విశాలాంధ్ర-కొవ్వూరు : పేద, మధ్యతరగతి వర్గాలకు సొంత ఇల్లుఅందించడమే సీఎం జగన్ లక్ష్యమని 15 వార్డు కౌన్సిలర్, రమా సొసైటీ అధ్యక్షులు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర అన్నారు. బుధవారం వార్డులో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధన వాసు తోపాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర - కాకినాడ : పెన్షనర్స్ ప్యారడైజ్‌గా పిలువబడే కాకినాడ నగరంలో త్వరలో సిజిహెచ్ఎస్(సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) ఒక వెల్నెస్ సెంటర్‌తో పాటు ఎంపానల్డ్ హాస్పిటల్స్ కాకినాడలో ఏర్పాటు చేయాలని హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ మినిస్టర్ ఎంఎల్ మాండవ్యకి మరియు సంబంధిత మంత్రులు, విభాగాలకు లేఖలు పంపినట్టు కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత అన్నారు. దీనివలన సర్వీసులో వున్న కేంద్రప్రభుత్వ ఉద్యోగస్తులు, పెన్షనర్లకు సుమారు 1600 కుటుంబాలకు ఆరోగ్య విషయంలో ఆర్థికభారం తగ్గుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వ పెన్షనర్స్ సంఘం విజ్ఞప్తిని దృష్టిలో వుంచుకొని ఈ వెల్నెస్ సెంటర్ కోసం కేంద్ర మంత్రులతో సంప్రదించినట్టు తెలిపారు .కేంద్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు ఆర్. రవిశంకర్ పట్నాయక్, కార్యదర్శి ఎస్‌వియస్‌యస్ సాయిరాం, ఎస్ సూర్యనారాయణ, వి.నరసింహాచార్యులు, తదితరులు పాల్గొని గీతకి కృతజ్ఞతలు తెలిపారు

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి వైసీపీ అండ

విశాలాంధ్ర - రాజానగరం : ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి తమ కుటుంబంతో పాటు వైసీపీ అండగా నిలుస్తుందని వైసీపీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు.మండల కేంద్రమైన రాజానగరంలో ఫోటోగ్రాఫర్ల

అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ భవన నిర్మాణం కోసం రెండు సెంట్లు స్థలానికి కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద,సర్పంచ్ కుందేటి ప్రసాద్,ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు, నాయకులు ప్రగడ చక్రి, ఆకుల శ్రీను, సంగీత ప్రసాద్, వల్లభశెట్టి వెంకట రమణ,కాము తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 548/2022 in O.S. No. 64/2022

Between:
Karra Surya Prakasarao ...Petitioner/ Plaintif
AND
Tumma Tata Naidu and Others ...Respondents/ Defendants

R2/D2: Dontamsetti Ekambaram, S/o. late Mallikharjuna Lingam, age 51 years, Hindu, Business, D.No. 3-2, Society Street, Veeravaram (V), Kadiam (M). ...2nd Respondent/ 2nd Defendant

పై నెంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 18-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.వి.భాస్కర్
ఐ.రాంబాబు
రాజమండ్రి 13-3-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

ఈవీఎం, స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రత కల్పించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ జే వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి మెక్లారిన్ స్కూల్ ఆవరణలోని డిస్ట్రిబ్యూ

టర్ కేంద్రం, జేఎన్టీయూకే లోని స్ట్రాంగ్ రూమ్‌లను అధికారులతో కలిసి సందర్శించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఆయా కేంద్రాలలో పూర్తి భద్రత ఉందో లేదో పరిశీలించారు. చిన్నచిన్న సమస్యలు, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాలు ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలకు ముందు ఈవీఎంలను తరలించే ప్రాంతం, ఎన్నికల తరువాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో పర్యవేక్షించారు. ఆయన వెంట తహసీల్దార్లు సీతాపతి రావు, నాయుడు, పవన్, సర్వేయర్ ఆచార్యులు తదితరులు ఉన్నారు.

మార్చి 18 నుంచి పది పరీక్షలు

విశాలాంధ్ర-దేవరపల్లి: మార్చి 18వ తేదీ నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని దేవరపల్లి మండలం విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు కేఆర్ ఎస్ వివి అప్పారావు తెలిపారు బుధవారం ఎంఈఓ కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన దేవరపల్లి మండలంలో ఐదు

సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.మండలంలో పదవ తరగతికి 11 9 9 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు వీరిలో బాలురు 587 బాలికలు 612 మంది ఉన్నట్లు తెలిపారు పరీక్షలకు ఇన్విజిలేటర్లు 74 మంది చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పదిమందిని నియమించినట్లు తెలిపారు. పరీక్షలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎంఈఓలు తెలిపారు.

రోడ్డుపై గొయ్యి... పట్టించుకునేది ఎవరు?

విశాలాంధ్ర - సీతానగరం: రోడ్డు పై గొయ్యిని పట్టించుకునేవారేలేరు. మండలంలో చినకొండేపూడి నుండి చీపురుపల్లి, నాగంపల్లి గ్రామ పంచాయతీలకు వెళ్ళే రహదారి పై గొయ్యి ఏర్పడి సుమారు సంవత్సర కాలం అవుతున్నా నేటికీ దానిని పూడ్చే నాథుడే లేడనడం అతిశయోక్తి కాదు. గత సంవత్సరం రబీ కాలంలో తూరలు విరిగి పంట పొలాల్లోకి

నీరు వెళ్ళడం లేదని తూరలను తొలగించారు. అప్పటి నుండి నేటి వరకూ దానిని పట్టించుకునే వారు లేరని ప్రజలు పేర్కొంటున్నారు. చుట్టూ పచ్చని పొలాలు కావడంతో రాత్రింబవళ్ళు రైతులు, విద్యార్థులు, మూడు గ్రామాల ప్రజలు ఈ రహదారి పై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిలో వీధి దీపాలు కూడా ఉండవు. ఏదైనా ప్రమాదం జరగక ముందే ఈ గొయ్యి పూడ్చే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కిక్ బాక్సింగ్ పోటీలలో గైట్ విద్యార్థికి రజత పతకం

విశాలాంధ్ర - రాజానగరం : ఉత్తరప్రదేశ్లోని మీరట్ నగరంలో ఇటీవలే జరిగిన అఖిలభారత అంతర్ విశ్వవిద్యాల యాల కిక్ బాక్సింగ్ పోటీలలో తమ విద్యార్థి రజిత పతకం సాధించారని గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి శేఖర్ బాబు అన్నారు. మండలంలోని గైట్ కళాశాలలో బుదవారం

జరిగిన అభినందన సభలో రజత పతకం సాధించిన విద్యార్థి ఎ.. సుమంత్ కుమార్ ను ప్రిన్సిపల్ శేఖర్ బాబు తదితరులు అభినందించారు.దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల కిక్ బాక్సింగ్ పోటీలలో పురుషుల విభాగంలో జెఎన్టియుకె తరుపున గైట్ ఇంజనీరింగ్ కళాశాల నుండి తరలివెళ్లిన సుమంత్ కుమార్ చక్కటి ప్రతిభ కనపరిచి రజత పతకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా తల్లిదండ్రులకు,కళాశాలకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం గైట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామ అధ్యాపకులు పివి. రమేష్ వివిధ భాగాలు అధిపతులు సుమంత్ కుమార్ ను అభినందించారు.

గీతాంజలి దేవి మరణానికి కారకులను శిక్షించాలి
స్వర్ణకార సంఘం డిమాండ్ - షాపుల మూసివేత - నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తెనాలిలో స్వర్ణకార కుటుంబానికి చెందిన గీతాంజలి దేవి మరణంపై తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి స్వర్ణకార సంఘాలు ఆవేదన వ్యక్తం చేసాయి. ట్రోల్స్ చేసి ఆమె మరణానికి కారణమైన వారిపై కఠిన

చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసాయి. ఈమేరకు బుధవారం స్థానిక కెవిఆర్ స్వామి రోడ్డు (నల్లమందు సందు) నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి, సిఐ కి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా గుంటముక్కల రాజు, మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఇల్లు, పథకాల వలన మేలు జరిగిందని చెప్పడమే గీతాంజలి దేవి చేసిన పాపమా అని ప్రశ్నించారు. సొంత ఇంటి కల నెరవేరి నందుకు ఆమె సంతోషంగా మాట్లాడ్డంతప్పయిందా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ జిల్లా గుంటముక్కల రాజు, నగర అధ్యక్షులు జి. శ్యాం, సంఘ రాష్ట్ర నాయకులు అనుపోజు వెంకట రమణ, ముక్కామల మణిబాబు, పొలమూరి సతీష్, గుడివాడ కామేశ్వరరావు, వీర్ని భద్రరావు, దేవాదుల కృష్ణ, దార్ల బాలమురళీకృష్ణ, పుల్లేటికుర్తి జగన్నాధం, గోళ్ళ మోహనరావు, నాగుమళ్ల బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : నాగులపల్లి సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి చెక్ పవర్ రద్దయినట్లు మండల విస్తరణ అధికారి భాస్కర్ బుధవారం తెలిపారు. చెక్ పవర్ రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి నుండి ఉత్తర్వులు వచ్చినట్లు పేర్కొన్నారు. పంచాయితీ నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగంపై గతంలో నాగులపల్లి గ్రామస్తులు సర్పంచ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి 2022వ సంవత్సరం వరకు జరిగిన లావాదేవీలపై అభ్యంతరాలు ఉన్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టినట్లు స్థానికులు తెలుపుతున్నారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు ఆరు నెలలపాటు చెక్ పవర్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పంచాయితీ బాధ్యతలను ఈవోపీఆర్డీకి అప్పగించినట్లు తెలిపారు. వారం రోజుల్లో దుర్వినియోగం జరగలేనట్లు నిరూపించుకుంటే చెక్ పవర్ పునరుద్ధరించవచ్చని మండల విస్తరణాధికారి తెలిపారు.

అల్లవరంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : అల్లవరం మండలంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, స్థానిక ఎంపీ చింతా అనురాధ బుధవారం నిర్వహించారు. ముందుగా కొమర గిరిపట్నం వైయస్సార్ హెల్త్ క్లినిక్ 3లో నరేగా జీజీఎంపి నిధులతో రూ.26 లక్షల అంచనా వ్య యంతో నిర్మించిన భారత నిర్మాణ సేవా కేంద్రం ప్రారం భించారు. కొమరగిరిపట్నం పంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులైన రూ.31.50లక్షలతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణంకు భూమి పూజచేశారు. రామేశ్వరం మరో ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణ పనులకు సిఎస్ఆర్ నిధులు రూ.31.50 లక్షలు భూమి పూజ నిర్వహించారు. మొగళ్ళమూరులో వైయస్ఆర్ ఎల్ క్లినిక్‌లో నరేగా నిధులు జీజీఎంపి నిధులైన 26 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన భారత నిర్మాణ సేవ కేంద్రం ప్రారంభించారు. డి రావుల పాలెంలో ఆర్ఎంపీ రోడ్డు నుండి బాబా నగర్ వరకు రూరల్ డెవలప్మెంట్ నిధులైన రూ.180 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. గుండె పూడి సామంతకుర్రు నందు నరేగా నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. యెంట్రుకొన గ్రామ పంచాయతీ పరిధి లో ఉల్లింగి వారి పేట-అరుంధతి కాలనీ నందు సిఎస్ఆర్ నిధుల రూ.31.50 లక్షలతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేశారు. గూడాల గ్రామంలో సరేగా నిధులైన రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివా లయ భవనాన్ని వారు ప్రారంభించారు. కోడూరు పాడు మాకేవరపేటలో సిఎస్ ఆర్ నిధులు రూ.31.50 లక్షలతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణ పను లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, జడ్పీటీసీ గౌతమి, ఎంపీపీ ఇళ్ల శేషా రావు, ఏఎంసీ చైర్మన్ డోలామని రుద్ర, మండల అధ్యక్షులు బాపూజీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ పాల్గొన్నారు.

హాపీజీగా పట్టా పొందిన సల్మాన్

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట గ్రామానికి చెందిన జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు మహ్మద్ హారూన్ కుమారుడు మహ్మద్ సల్మాన్ ఖురాన్ హాపీజ్ (ఖురాన్ చూడకుండా చదవ డం) పై బెంగుళూరులో శిక్షణ పూర్తి చేసి పట్టా పొందారు. హాపీజీగా తన కుమా రుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హారూన్ స్థానిక జామియా మసీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ ఖాదర్ హాజరయ్యారు. ముస్లిం సోద రులతో కలిసి సల్మాన్‌ను చైర్మన్ అబ్దుల్ ఖాదర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మహ్మద్ యూనిస్, ఖాజాబాబు, గౌస్, బడేమియా, షేక్ దావూద్ జానీ, షేక్ ఇస్మాయిల్, అబ్దుల్‌సత్తార్ పాల్గొన్నారు.

టీడీపీ అధినేతను కలసిన ద్విసభ్య కమిటీ

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలో తెదేపా విజయానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బ రాయ చౌదరి, కంటమణి రామకృష్ణలు పార్టీ అధినేత చంద్రబాబుకు తెలిపారు. ఈ మేరకు ఉండవల్లి చంద్రబాబు నివాసంలో ఆయనను కలిసి పార్టీ కార్యక్రమాలు, జరగబోయే ఎన్నికల గురించి చర్చించి పుష్పగుచ్ఛం అందచేశారు.

కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎరువుల కర్మాగారానికి నిధులు

విశాలాంధ్ర - కాకినాడ : కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎరువుల కర్మాగారం వారు కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కృతికా శుక్లాకి కాకినాడ రూరల్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం కోరమాండల్ సిఎస్ఆర్ నిధుల నుండి రూ.5200000/- (ఏభైరెండు లక్షల రూపాయలు) చెక్కును అమీర్ అల్వీ(ప్రెసిడెంట్, కోరమాండల్ పోషక ఎరువులు విభాగం) అందించడం జరిగింది. ఈ నిధులను ఆయా నియోజకవర్గంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం వినియోగించ నున్నారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ కాకినాడ యూనిట్ హెడ్ సిహెచ్ శ్రీనివాసరావు, జిఎమ్‌హెచ్ఆర్ పద్మనాభం సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆలమూరు : గర్భిణీలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆలమూరు సెక్టార్ సూపర్వైజర్ టి.నాగలక్ష్మి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో కొత్తపేట ఐసిడిఎస్ సిడిపిఓ టీ శారద ఆదేశాల మేరకు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పౌష్టికాహార వక్షోత్సవాల గురించి చంటిబిడ్డ తల్లులు, గర్భిణీ స్త్రీలకు వివరించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని స్వీకరించడం ద్వారా పుట్టబోయే చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉంటారని,ఆకుకూరలు తినడంతో రక్తహీనతను నిర్మూలించవచ్చు న్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు ముందుగా ఏర్పాటు చేసిన పిండి వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చంటిబిడ్డ తల్లులు, గర్భిణీ, బాలింతలు, కిషోర్ బాలికలు ఆలమూరు సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో తాగు, సాగు నీటికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్రంలో తాగు, సాగు నీటి సరఫరాకు ప్రాధాన్యతినిచ్చిన ప్రభుత్వం ఒక్క వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని చినబ్రహ్మదేవం గ్రామంలో జల జీవన్ మిషన్ నిధుల కింద సుమారు 34 లక్షల రూపాయలతో చేపట్టిన తాగునీటి సరఫరా పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచుమర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని మెట్ట గ్రామాల్లో దాహార్తిని తీర్చేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు. రానున్న వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా మెట్ట గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువ ఉన్నందున వాటి సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని దొరబాబు సూచించారు. అనంతరం గ్రామంలో మంచినీటి సరఫరాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, పరిమి శ్రీను, నల్లల నాగేంద్రబాబు, పుట్టా వెంకట్రావు, నీటి పారుదల శాఖ ఏఈ అప్పలరాజు, సిబ్బంది ఉన్నారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చింది వైసీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జగనన్న కాలనీల ద్వారా పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చింది వైసీపీ ప్రభుత్వమేనని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు. ఏలేశ్వరంలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటి పట్టాలను వారు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూసెందుకే జగనన్న నవరత్నాలు అందజేస్తున్నారని అన్నారు. నవరత్నాల ద్వారా పేద ప్రజలకు అన్ని విధాల లబ్ది చేకూరిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వరుపుల సత్యసూరిబాబు, మున్సిపల్ చైర్మన్ అలమండ చలమయ్య, వైసీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, మసిరపు నాగేశ్వరరావు తొండారపు రాంబాబు, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, సుంకర హైమావతి, కాకాడ చక్రవర్తి, జువ్విన వీర్రాజు, మలకల వేణు, వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ 38వ డివిజన్ ఎల్విన్ పేటలో నిర్మించిన శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. సుదీర్ఘకాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ కమ్యూనిటీ హాల్‌ను రూ.ఎనిమిది లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేపట్టి, సౌక ర్యాలు కల్పించి వినియోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారం పూడి మాట్లాడుతూ ఐక్యతతో ఉండే శెట్టిబలిజ పేట ప్రాంతవాసులు గడపగడ పకు మన ప్రభుత్వంలో భాగంగా 38వ డివిజన్ సందర్శించిన సందర్భంలో ఈ కమ్యూనిటీ హాల్ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. తక్షణమే రూ.8 లక్షల వెచ్చించి సకల సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ఇదే ప్రాంతంలో రహదారులను కూడా అభివృద్ధి చేసి, అన్ని సమస్యలు పరిష్క రించామని ఎమ్మెల్యే ద్వారంపూడి చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు చేసి పరిష్కరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పశుపులేటి వెంకట లక్ష్మి,డివిజన్ ఇంచార్జి చౌదరి, ఈఈ మాధవి, డిఈ సుబ్బారావు, కొత్తపల్లి జడ్పీటీసీ గుబ్బల తులసి కుమార్, ఏపీపీ పితాని శ్రీనివాసరావు, ఏజీపీ గెద్దాడ వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ నాయకుడు పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ద్వారంపూడిని శెట్టిబలిజ కమ్యూనిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని కాంగ్రెస్ పార్టీ కాట్రేనికోన గ్రామంలో ఇందిరమ్మ అభయహస్తం పథకం గురించి ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కంచు స్తంభం సోనీ మాట్లా డుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రవేశపెట్టిన ఇందిరమ్మ అభయ హస్తం పథకం ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ పథకం గూర్చి ప్రతి ఓటర్‌కి వివరిం చాలని ప్రతి పేద కుటుంబానికి నెలకు 5 వేల రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెల ఒకటో తేదీన నేరుగా లబ్ధిదారుల కుటుంబాలకు అందుతుందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముసిని రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం టాక్స్ రూపంలో ప్రతి పేద వాడి మీద భారం మోపిందని అలాగే గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచి ఈ దేశన్ని సర్వ నాశనం చేశారన్నారు. అలాగే రాష్ట్ర వైసిపి ప్రభుత్వం రాజధాని లేని రాష్ట్రంగా దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని ఇలాంటి దురదృష్టక రమైన స్థితి ఏ రాష్ట్రానికి లేదని, పోలవరం ప్రాజెక్ట్, స్పెషల్ స్టేటస్ కేంద్ర ప్రభు త్వం నుంచి తీసుకురాలేకపోయారన్నారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లపై నిప్పులు చెరిగారు. పేద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు దారులు మళ్లించి ప్రజలను మోసం చేసిందని, 2024లో మద్యం దుకాణాలను పూర్తిగా నిషేధిస్తానని చెప్పి మళ్లీ ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజల మధ్యకు వచ్చి ఓట్లు ఎలా అడుగుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయితాబత్తుల పండు బాబు, సాధనల రాజాజీ, పాలేపు ధర్మారావు, వడ్డీ నాగేశ్వరరావు, నక్క వెంకటేశ్వరరావు, దివి వెంకన్న బాబు, గోడి భాస్కరరావు, రెడ్డి బాబు, ఓబిసి కో ఆర్డినేటర్ లంకె నాగరాజు, చెల్లూరి బాలకృష్ణ, పాలెపు ధర్మరాజు, సత్యరాజు, మల్లాడి గోవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుడి సన్మానించిన ముఖరం

విశాలాంధ్ర - మామిడి కుదురు : ఏపి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయు డుని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముఖరం హుస్సేన్ , టీడీపీ మండల శాఖ మాజీ అధ్యక్షులు సుధా బాబ్జీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని అచ్చెన్నాయుడు నివాసంలో ఆయన్ని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ కార్యక్రమాలు, సమర్థవంతంగా నిర్వహించాలని, ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలు, పార్టీ పథకాలు పై ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులుని చేయాలని అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేవరకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని అచ్చెన్నాయుడు సూచించారని వారు తెలిపారు. తనను టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల ముఖరం హుస్సేన్ ఏపి టీడీపీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : స్వేచ్ఛాయుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు గ్రామీణ ప్రాంత ప్రజలు సహకరించాలని పెద్దాపురం సీఐ రవికుమార్ అన్నారు. త్వరలో ఎన్నికల కోడ్ అమలు కానున్న నేపధ్యంలో బుధవారం పెద్దాపురం పట్టణంలో ఎస్ఐ వెలుగుల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ప్రజలకు పూర్తి అవగాహన అవసరమన్నారు. కోడ్ అమలులోకి రాగానే పోలీస్ యంత్రాంగం చేపట్టే విదివిధానాలకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరి సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని వీధుల్లో పోలీస్, బెటాలియన్ సిబ్బంది కవాతు నిర్వహించారు.

ఎన్నికల నగరా(కొట్టుకు)భయం

పూర్తికాని పనులుతో రిబ్బన్ కటింగ్‌కు సిద్ధం

విశాలాంధ్ర - అన్నవరం : కొద్దిరోజులల్లో లోక్ సభ, అసెంబ్లీకి జరుగబోవు ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ కోడ్ కొద్ది రోజుల్లో ప్రకటన వచ్చేస్తుందనే సంకేతాల నేపథ్యంలో అటు రాజకీయ నాయకులు బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు అమలుకాలేని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పై దృష్టిపెట్టారని ఆరోపణలు విన వస్తున్నాయి. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉండే అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం పరిధిలో జరుగుచున్న పలు అభివృద్ధి పనులు సగం కూడా పూర్తికాని పరిస్థితి నెలకొని ఉన్నా మార్చి 15 శుక్రవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరపాలని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికపై ఆఘరా భాదరగా పనులు చేపట్టారు. అన్నవరం బైపాస్ రోడ్‌లో ఎస్వీఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో 3.60 కోట్లతో నిర్మిస్తున్న సమూనా ఆలయం,ప్రసాదం విక్రయ కేంద్రం, దుకాణ సముదాయం, మరుగుదొడ్లు ఫుడ్ ప్లాజా కొరకై నిర్మాణాలు 40 శాతం మేర పూర్తి అయ్యాయి. ఇటువంటి స్థితిలో నిర్మాణాలు పూర్తి కాకపోయినా ఎలక్షన్ కోడ్ వస్తుందని సంకేతాల నేపద్యంలో దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు కమిషనర్ జి సత్యనారాయణ ఎట్టి పరిస్థితుల్లోనూ 15వ తేదీన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఈఓ రామచంద్ర మోహన్, ఇంజనీరింగ్ అధికారులు పూర్తికాని పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల ఏర్పాటల్లో నిమగ్నయ్యారు. గత డిసెంబర్ నెలలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు పనులు పూర్తి కాకపోయినా మంత్రి కొట్టు సత్యనారాయణ కమిషనర్ సత్యనారాయణల చేతుల మీదుగా ప్రారంభించిన విషయం విధితమే.

ప్రజ్ఞా వికాస బహుమతుల అందజేత

విశాలాంధ్ర - ఉండ్రాజ వరం : భారత విద్యార్థి ఫెడ రేషన్ ఎస్ ఎఫ్ ఐ, ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యం లో, మండల స్థాయిలో గత నెలలో నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్ష బహుమతి ప్రదానోత్సవం బుధవారం ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి ఎస్.కార్తీక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞా వికాస పరీక్ష ఉండ్రా జవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉండ్రాజవరం ఎస్సై వీ. అప్పల రాజు పాల్గొని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు. బహుమతి గ్రహీతలకు అభినందనలు తెలిపారు. విద్యార్థులంతా మరిన్ని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. మొదటి బహుమతి కె.పావని దుర్గాంబ, ద్వితీ య బహుమతి ఆర్.మౌనిక శ్రీ, తృతీయ బహుమతి పి.మహేష్ బాబు, లతో పాటు టాప్ 10 లో మిగిలిన 7 గురు విద్యార్థులు జి.నాగలక్ష్మి, ఎన్.విద్యా, పి.కళ్యాణి, హర్ష, అంజలి, శారణ్య, రాజ్యలక్ష్మీలు బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఐ.రాంబాబు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి విశ్వ ప్రసాద్, దుర్గాప్రసాద్, ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు వి.సత్య ప్రసన్న కుమార్, పి.గణేష్, జాయింట్ సెక్రటరీ వెంకటేష్, అశోక్, సిద్ధు, విశ్వనాథ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల వాదన అర్ధరహితం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : లేనిపోని జీవోలను బూచిగా చూపించి తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రజలను, న్యాయవాదులను మభ్యపెడుతున్నాయని వైఎస్సార్సీపీ జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పివివిఎస్‌బి రాజు ఆరోపించారు. పంచాయితీ కార్యదర్శులను థర్డ్ క్లాస్ మేజిస్ట్రేట్‌లుగా, గ్రామ సచివాలయ విఆర్వో లను పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా, గవర్నమెంట్ ప్లీడర్లుగా నియమించబోతున్నారంటూ వివిధ పత్రికల్లో వస్తున్న అవాస్తవాలను భూతద్దంలో చూపిస్తూ తెలుగుదేశం, జనసేన పార్టీలు చేస్తున్నా యని ఆయన విమర్శించారు. బుధవారం రాజు మీడియాతో మాట్లాడుతూ .. వైఎస్సార్సీపీ జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డివివి త్రినాధ్, నగర అధ్యక్షులు సుమన్ పాల్, రీజనల్ కో ఆర్డినేటర్ , తాను అమరావతి దగ్గర తుళ్ళూరులో ఏపి స్టేట్ లా సెక్రటరీ ప్రభాకరరావుని కలుసుకున్న సందర్భంగా ఇలాంటి జీవోలు ఏమీలేవని ఆయన స్పష్టం చేసారని రాజు తెలిపారు.

న్యాయ సాధన సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెరవలి : ఈనెల15వతేదీ విశాఖపట్టణంలో జరగనున్న న్యాయ సాధన సభ స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి పత్రికా ప్రకటన ద్వారా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణా ముఖ్యమంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. గణపవరం గద్దెవారి భూముల రికార్డులు లేకుండానే సి ఆర్ డి ఏ లో నమోదు చేసిన విషయం వాస్తవమా కాదా అని రాజు నిలదీశారు.సినిమా వ్యవస్థను కూడా రూపుమాపిన ఘనత టిడిపిదేనని ఆయన అన్నారు. నారా రోహిత్ తో 17సినిమాలు చేయించి, ఆ డబ్బుని నిర్మాతల పేరిట పక్కదారి పట్టించి, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకున్న సంగతి మీది కాదా అని చంద్రబాబుని ఉద్దేశించి రాజు ప్రశ్నించారు.

సామాన్యులకు సైతం అర్థమయ్యే మొల్ల రామాయణం

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భం గా బుధవారం కాకినాడ బోట్ క్లబ్ ఆవరణలో ఉన్న ఆమె విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించిన జిల్లా రెవెన్యూ అధికారి డి తిప్పే నాయక్. ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ కవిత్వమయినా.. బోధనల యినా గ్రామీణ స్థాయి ప్రజల మన స్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచి పోతాయని ఈకోవకు చెందిన వారే మొల్ల మాంబ అని అన్నారు. రామాయణంను వివిధ భాషలలో ఎందరో రచించార న్నారు. వాల్మీకీ లాంటి మహనీయులు రచిం చిన రామాయణం గ్రంథాలను ఆధా రం చేసుకుని మొల్ల మాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తెలుగు బాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమ న్నారు. మొల్లరామాయణంలో కందపద్యాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కేవలం మగవారే కాదు స్త్రీలు కూడా రామాయణం రచించారని అందుకు ఉదాహరణ మొల్లమాంబ అని పేర్కొన్నారు. 2017 సంవత్సరంలో భారత ప్రభుత్వం మొల్ల జ్ఞాపకార్థం తపాల బిళ్ళ విడుదల చేశారు. ఈమె స్వస్థలం కడప జిల్లా గోపవరం మండలం గోపవరం గ్రామం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్ రాజేశ్వరి, ఇతర సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-కొవ్వూరు : పోలీస్ స్టేషన్లకు పక్కా భవనాలు నిర్మించి పోలీసులకు మరింత ఆత్మస్థయిర్యాన్ని నింపుతామని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితఅన్నారు. కొవ్వూరు పట్టణంలో నిర్మించబోయే పట్టణ టౌన్ స్టేషన్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే కొవ్వూరు వైకాపా ఇన్‌చార్జి తలారి వెంకటరావు, జిల్లా ఎస్పీ జగదీష్ డి.ఎస్.పి కెసిహెచ్ రామారావు సీఐ జగదీష్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం కాకినాడ రూరల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జడ్పిటిసి వై సుబ్బారావు, వైసిపి మండల అధ్యక్షులు చింతా ఈశ్వరరావు, నెడ్ క్యాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాలలో గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని ఆయన కొనియాడారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి జరిగిందంటేనే నాకు ఓటేయండి అని చెప్పే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొమ్మతి వీర రాఘవులు, సానా శీను గుణ, జీలకర్ర దుర్గారావు, అయ్యన్న, చింత బుజ్జి, చోడి శెట్టి చంటి, చిన్నం వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసరావు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ పెనుమర్తి, రాయుడుపాలెం గ్రామాల్లో మోహన్ డిగ్రీకాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఎయిడ్స్ ఒక ప్రాణాంతక వ్యాధి అని ఇది ప్రవేశిస్తే పూర్తిగా నయ్యం కాదని, నివారణ ఒక్కటే మార్గమని కరపత్రాలతో కూడిన గ్రామంలో ప్రతీ ఒక్కరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ కాలేజీ ప్రిన్సిపాల్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ పిఓ వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో ల్యాబ్ టెక్నీషియన్ల రక్తదానం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నేషనల్ ల్యాబ్ టెక్నీషియన్స్ డేను పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రైవేటు, ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్లు రక్తదానం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ శిబిరంలో గ్రామీణ ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ కలిసి 30 యూనిట్ల రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, ప్రైవేట్, ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు.

బీజేపీ, జనసేన నాయకులను కలిసిన నెహ్రు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని జనసేన, బీజేపీ నాయకులను టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ బుధవారం ఆత్మీయంగా కలిశారు. బీజేపీ, టీడీపీ , జనసేన పార్టీల పొత్తు నేపథ్యంలో ఆ రెండు పార్టీల నాయ కులను కలిసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని మామిదాడ, నరేంద్రపట్నం, గొల్లలగుంట, గుర్రంపాలెం, మర్రిపాక, రామవరం గ్రామాల నాయకులను నెహ్రూ ఆత్మీయంగా కలుసుకున్నారు. దీనిలో భాగంగా బిజెపి జగ్గంపేట నియోజకవర్గ కన్వీనర్ కృష్ణ వర్మ నెహ్రూకు మద తు తెలియజేసి రాబోయే ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ , జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీలోకి వెలిచేరు రజక సంఘం

విశాలాంధ్ర - రావులపాలెం : అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ కులం, మతం, పార్టీల తారతమ్యం చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే మేము ప్రయాణం చేస్తాం అని, నిత్యం ప్రజలలోనే ఉంటూ, ప్రజల సమస్యలు పరిష్కారం దిశ గా చర్యలు చేపట్టే ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గెలుపుకై కృషి చేస్తామని తెలియచేసి రావులపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వెలిచేరు గ్రామ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వెలిచేరు గ్రామ రజక సంఘ సభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రజక సంఘ అధ్యక్షులు వేల్పూరి ఆంజనేయులు, వేల్పూరి సత్యనారా యణ, వేల్పూరి సత్యనారాయణ తండ్రి సత్తియ్య, వేల్పూరి మంగరాజు, వేల్పూరి వెంకటేశ్వరరావు, కట్టుంగ ఆంజనేయులు, నాగన్న, సత్యనారా యణ, టెకి వెంకటేష్, వానపల్లి వెంకన్న, వేల్పూరి బూరయ్య, మేడిం శ్రీను లను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పేదవారికి అండగా నిలబడిన వైసీపీ

విశాలాంధ్ర - రావులపాలెం : కొత్తపేట నియోజజవర్గంలో పలుచోట్ల పార్టీ జెండా ఎగురవేసి, మిఠాయిలు పంచి, పేదలకు దుప్పట్లు అందచేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి మరణానంతరం జరిగిన పరిణామాల తరువాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, కక్ష సాధింపుతో పెట్టిన కేసులు అన్నిటిని ఎదుర్కొని మొక్కవోని దీక్షతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా 151 సీట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందారని, 12 మార్చి 2011న స్థాపించిన వైసీపీ పేద వారికి అండగా నిలబడిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల గడపలలోకే సంక్షేమాన్ని అవినీతి లేకుండా అందించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో మరలా వైసీపీ గెలుపు తథ్యం అని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ అర్చకులు రాంబాబు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవరపల్లి రామన్న పాలెం కొత్తగూడెం దుమంతునిగూడెం పల్లంట్ల లక్ష్మీపురం కురుకూరు దుద్దుకూరు గొల్లగూడెం బందపురం గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంబటి శ్రీనివాసరావు తీగల రాజా కేశిరాజు రాజకుమార్ గ్రామ ప్రముఖులు యాగంటి వెంకటే శ్వరరావు బల్లా సూరి చక్రం యాగంటి శ్రీనివాస్, డాక్టర్ కేశిరాజు కాశీ విశ్వనాథం కురిసేటి రామరాజు రామకుర్తి వెంకటరత్నం సుంకర సుబ్రహ్మ ణ్యం కొత్తగుండి బాబురావ నందిని బుల్ రాజు కరుటూరి శ్రీనివాస్ సౌంద ర్యలహరి పారాయణ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి మొల్ల

విశాలాంధ్ర - కాకినాడ : బుధవారం 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం ఘనం గా నివాళులర్పించారు. చరిత్రలో నిలిచిపోయే రీతిలో మొల్లమాంబ కవ యిత్రి రచనల ప్రత్యేకం అని ఎస్పీ ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా ఎస్పీ, ఏఓ శివ రామరాజు, ఏఆర్ డీఎస్పీ, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని అమలు చేసిన ఏకైక సీఎం జగన్

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇచ్చిన హామీని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తోట నరసింహ అన్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ చేయూత చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని సీఎం జగన్ గత పాదయాత్రలో హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకే నాలుగు విడతలుగా మాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఒమ్మి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో పోలీస్ కవాతు

విశాలాంధ్ర - పిఠాపురం : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్ నుండి చర్చి సెంటర్ వరకు కవాతు నిర్వహించారు. సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరిపేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీమోహన్, స్టేషన్ సిబ్బందిపాలుగున్నారు.